www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | మంగళవారం 18, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 180 | పేజీలు: 08 | వెల: 5/

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం



# సౌదీలో ఘోర బస్సు ప్రమాదం

హైదరాబాద్,నవంబర్17(వార్త వేదిక సూర్య): సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

- సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి
- వెంటనే వివరాలు సేకరించాలని సీఎస్‌కు ఆదేశం
- కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం
- అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం



హైదరాబాద్,నవంబర్ 17(వార్త వేదిక సూర్య): సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన మిగతా 2లో..

## డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

- ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
- కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్
- ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం




హైదరాబాద్,నవంబర్17(వార్త వేదిక సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని మంత్రివర్గ భేటీ స్పష్టం చేసింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. వారోత్సవాల మిగతా 2లో..

## గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం



- వెట్టి నుంచి విముక్తితో పాటు ఉద్యోగ భద్రత
- సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా బిల్లు
- చర్చించి ఆమోదించిన తెలంగాణ కేబినేట్

హైదరాబాద్,నవంబర్ 17(వార్త వేదిక సూర్య): తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ భేటీలో 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత మిగతా 2లో..



## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్, నవంబర్ 17 (వార్త వేదిక సూర్య): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు బిజెపికి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, ఒక కోటి పైగా ఓట్లు బిజెపికి వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక పరిస్థితుల ఫలితం వల్ల గెలిచిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రపంచంలో లేని హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజలు మర్చిపోయారని అనుకోవడం తప్పు అని పేర్కొన్నారు. మిగతా 2లో..



## మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- సమాజంలో అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నది : పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రులు



నల్లగొండ, నవంబర్ 17 (వార్తా వేదిక సూర్య): మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ మిగతా 2లో..

## ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

- విడుదల చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): వివిధ విభాగాల్లో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ - ఎఎ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం రాష్ట్ర



సచివాలయంలో ఈ పోస్టులకు ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అభ్యర్థుల జాబితాను అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగాలకు పరీక్ష రాసిన అభ్యర్థులు ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ వైద్యారోగ్య శాఖలో 1,284 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 24,045 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను 2024, నవంబర్ 10వ తేదీన నిర్వహించారు.

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నార్
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని



అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. మిగతా 2లో..




## బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

- ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి
- ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి
- గాంధీభవన్ ముందు యూత్ కాంగ్రెస్ నిరసన
- పిసిపి చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం విమర్శలు

హైదరాబాద్,నవంబర్ 17(వార్త వేదిక సూర్య): బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. మిగతా 2లో..



## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

- అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం
- ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

ఢాకా,నవంబర్ 17 (వార్త వేదిక సూర్య): ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోర్టు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం మిగతా 2లో..



## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

- ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
- సిసిఐ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేతలు
- కేంద్ర,రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు

వరంగల్,(వార్త వేదిక సూర్య): వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. బాధితులకు అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతోపాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం



తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్లడించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9వ తేదీన వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళు న్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఆరు గ్యారంటీలో వైఫల్యం 420 హామీల అమలు లేకపోవడం, అవినీతి కేసులు బై ఎన్నికతో ప్రజలు మర్చిపోయారని భావిస్తే అది ఆత్మవంచనే అని అన్నారు. ఎంఐఎం, ముస్లిం క్రిస్టియన్ వర్గాల ముకుమ్మడిగా కాంగ్రెస్ కు సపోర్ట్ చేయడం, ఓటుకు 5000 రూపాయలు, చీరలు ఇతర ప్రలోభాలు, ఎన్నికలలో 300 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. అజారుద్దీన్ కు మంత్రి పదవి, ఎన్నిక దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుందని విమర్శించారు. మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు పూర్తిస్థాయిలో టీం వర్క్ చేశారని , ప్రభుత్వ శక్తిని బై ఎన్నిక పై కేంద్రీకరించిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు జరిగిన బై ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు గెలవలేదని అనేక చోట్ల డిపాజిట్ కోల్పోయిందని గుర్తు చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయకుండానే ఎన్నికలు పెట్టకూడదని, కేసు కోర్టులో ఉండగా ఎన్నికలు పెట్టడం బీసీలకు మోసం చేయడమే అవసరమైతే సుప్రీంకోర్టు వరకు పోరాడుతామని అన్నారు. ప్రభుత్వం వెంటనే కులగణాంకాలు పబ్లిక్ డొమైన్లో విడుదల చేయాలని, 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ రాజ్యాంగబద్ధం కాదని, సామాజిక న్యాయానికి అడ్డంకులు తొలగించాలని కోరారు. ఒకే దేశం ఒకే చట్టం ఉండాలని బీసీలకు వేరే న్యాయం ఇతరులకు వేరేగా ఉండకూడదని అన్నారు. కాంగ్రెస్ బీసీలకు న్యాయం చేయాలంటే 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధం చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ లో 49 అంశాలు అమలు చేయడానికి లీగల్గా అడ్డంకులు లేవని ప్రభుత్వం చిత్తశు ద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని అన్నారు. గత లోక్ స భ ఎన్నికల్లో బిజెపి 7 లక్షల ఓట్లు సాధించిన విషయాన్ని ఆయన గుర్తించారు. బిజెపి అగ్ర నాయకత్వం ఇప్పటికే అన్ని విధాలా ఉద్యమించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు.

# బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్ లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘుట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.సెక్యులర్ ఓట్లను తొలగించారు.. ఓట్ చోరీ తో రాజ్యాంగానికి తూట్లు.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీరు తెన్నులు శోచనీయం.. అధికార బిజెపికి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పని చేస్తుంది. దేశం బాగుపడాలంటే ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉంది.. అధికారం పరమావధిగా మోడీ అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారు.. బీహార్ ఎన్డీయే కూటమి గెలుపు అప్రజాస్వామికం.. ఓట్ చోరీ గురించి 8 ఏళ్ల క్రితమే పోరాడాం.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీకి ఫ్రంట్ ఆర్గనైజర్ గా పనిచేస్తుంది.. రేపటి నుంచి తెలంగాణలో ఓట్ చోరీ సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ ఛీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉధృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే, సౌదీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులు

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

(మొదటి పేజీ తరువాయి)

పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్ర్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో సుమారు 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు .శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు 74 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 15 కోట్ల రూపాయల టి ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన రోడ్డు , 16 కోట్ల రూపాయల టి ఎఫ్ యు





ఐ డి సి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు ,మురికి కాలువలను ప్రారంభించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో41 కోట్ల రూపాయల బీటీ, సీసీ రోడ్డు పనులను,15 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు ఉన్న డబుల్ రోడ్డు ను 6 లైన్లుగా మార్చే పనులకు, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, మున్సిపాలిటీ ఆఫీసు ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. 5 కోట్ల రూపాయల వ్యయంతో కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని , అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2.25 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టు లో ఎక్కడా సమస్యలు లేకుండా నీరిస్తామని, అలాగే మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని, మిర్యాలగూడ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు .రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి తామందరము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని,తాము అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి కూడా రేషన్ కార్డులు ఇస్తామని, ధాన్యం సేకరణలో భాగంగా ప్రతి గింజను కొంటామని, ప్రతి వరి రైతుకు న్యాయం చేస్తామన్నారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 72 గంటల్లో నిధులు జమ చేస్తున్నామని, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, సమాజంలో అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని ,ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామని, సామాజిక న్యాయం సంకల్పంతో ముందుకెళ్తున్నామని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మెయిన్ కెనాల్ లైనింగ్ కి 57 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక నియోజకవర్గంలోని దుబ్బ తండ, శాంతినగర్, రావులపెంట చెక్ డాంల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలను, ఫీడర్ చానళ్ల నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న 5 లిఫ్ట్ ఇరిగేషన్లను త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గానికి 350 కోట్లతో హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఆర్ అండ్ బి రహదారులు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్- విజయవాడ రహదారిని 10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్-చిట్యాల రోడ్డు 7600 కోట్లతో చేపట్టనున్నామన్నారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను మంజూరు చేసినందుకు



కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల కింద చేపట్టిన పనులన్ని పురగతిలో ఉన్నాయని ,నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మాట్లాడారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి తదితరులు మంత్రుల వెంట ఉన్నారు.కాగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెలిప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పి రమేష్ డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీనివాస్ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు కోసం 25 లక్షల రూపాయల చెక్కును మంత్రులకు అందజేశారు.

# ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

(మొదటి పేజీ తరువాయి)

దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో



పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

# గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం

(మొదటి పేజీ తరువాయి)

గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లు-2025'పై చర్చించిన అనంతరం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. కేబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే దేశంలోనే తొలిసారిగా సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం తెచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుంది. ఇకపై గిగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తిస్తుంది.

ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం రవాణా (మొబిలిటీ), డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేస్తున్నారు. వీరు సాధారణంగా వారానికి 7 రోజుల పాటు రోజుకు 10 నుంచి 12 గంటల చొప్పున వర్క్ చేస్తున్నారు. వీరి ఆదాయంలో ప్లాట్‌ఫామ్‌లు 20 నుంచి 30శాతం వరకు కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో వారికి స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకుండాపోవడం ప్రధాన సమస్యగా ఉంది. తాజా బిల్లులో గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు' పేరుతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డు గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాల అమలు, నిధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది.

అగ్రిగేటర్లకు చెల్లించే సొమ్ములో 1-2 శాతం వాటాను గిగ్ వర్కర్ల సంక్షేమ నిధికి మళ్లించనున్నారు. దీనికి తోడు ప్రభుత్వం తరపున సీఎస్ఆర్ ఫండ్స్, విరాళాలు, గ్రాంట్లను ఈ నిధికి అందజేస్తుంది. ప్లాట్‌ఫామ్‌ల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అనేది పర్యవేక్షించేందుకు రియల్-టైమ్ 'వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ అందుబాటులోకి తేనున్నారు. స్విగ్గీ, జొమాటో, జెప్టో, ఉబర్, ఓలా వంటి ప్లాట్ ఫామ్‌లు, కార్మికుల మధ్య తలెత్తే వివాదాలను ఇన్‌టైంలో పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెసల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముసాయిదాలో పొందుపరిచింది. ఇందులో భాగంగా గిగ్ కార్మికుల జీతాల చెల్లింపులో ఆలస్యం, మోసాలు, అకారణంగా అకౌంట్లు సస్పెండ్? చేయడం.. లాంటి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారులను నియమిస్తారు. 100 మందికి పైగా కార్మికులు ఉండే ప్రతి పెద్ద ఎలాట్‌ఫామ్‌లో 'అంతర్గత వివాద పరిష్కార కమిటీ'ని తప్పనిసరిగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఈ కమిటీల ద్వారా పరిష్కారం లభించకపోతే, పైస్థాయిలో అప్పీలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఇందుకోసం బిల్లులో ప్రత్యేక నిబంధనలు పొందుపరిచారు. కార్మికులు లేదా ఎలాట్‌ఫామ్‌లు గ్రీవెన్స్ అధికారులు ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తిచెందకపోతే వారు అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించే అవకాశం ఉంది. ఈ అథారిటీ స్వతంత్రంగా విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకోనుంది. తద్వారా కార్మికులకు న్యాయపరమైన భరోసా దక్కుతుంది. చట్టం అమల్లోకి వస్తే ఆయా ప్లాట్‌ఫామ్‌లు ఇకపై ఉద్యోగులను అకారణంగా తొలగించలేవు. ఎవరైనా ఉద్యోగిని తొలగించాలంటే కనీసం ఏడు రోజుల ముందు నోటీసు ఇవ్వడం తప్పనిసరి. గతంలో ప్లాట్‌ఫామ్‌లు గిగ్ వర్కర్ల అకౌంట్లను ఒక్కసారిగా నిలిపివేసేవి. దీనివల్ల కార్మికులు ఉన్నఫళంగా రోడ్డునపడేవారు. తాజా బిల్లులో కస్టమర్ భద్రతకు ముప్పు కాని సందర్భాల్లో.. ఏ వర్కర్‌నైనా తొలగించాలంటే కనీసం ఏడు రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలనే నిబంధన పెట్టారు. పని కేటాయింపు, తొలగింపు.. తదితర అంశాల్లో వివక్ష లేకుండా ఉండేందుకు, ప్లాట్‌ఫామ్‌లు ఉపయోగిస్తున్న అల్గారిథమ్‌లు పారదర్శకంగా ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం గిగ్ వర్కర్లకు పని కేటాయింపులు, బోనస్‌లు, రేటింగ్‌లు, అకౌంట్ సస్పెన్షన్‌లు పూర్తిగా సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్‌పై ఆధారపడి నడుస్తున్నాయి. వీటిలో వివక్ష, అన్యాయానికి తావులేకుండా

బిల్లులో 'అల్గారిథమ్ ట్రాన్సపరెన్సీ'ని తప్పనిసరి చేస్తున్నారు. దీని ద్వారా కార్మికులు తమ పనిపై ప్రభావం చూపే నిర్ణయాలు ఎలా తీసుకుంటున్నారో తెలుసుకునే హక్కు పొందుతారు. గిగ్‌వర్కర్ల బిల్లు రూపకల్పన నుంచి ఆమోదం వరకు ప్రభుత్వం శాస్త్రీయంగా ముందుకు వెళ్తున్నది. ముందుగా రాష్ట్రంలో 1,300 మంది గిగ్ వర్కర్లపై సర్వే నిర్వహించి, వారు ఎదుర్కొంటున్న సమస్యల ఆధారంగా బిల్లులో పలు అంశాలు పొందుపరిచింది. 2024 జనవరి నుంచి 2025 జూన్ వరకు అగ్రిగేటర్లు, గిగ్ వర్కర్ల సంఘాలు, నిపుణులు, న్యాయవేత్తలతో ఆరుసార్లు సంప్రదింపులు చేపట్టి.. పలు మార్పులు చేర్పులు చేసింది.

న్యాయశాఖ పరిశీలన అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి మే 19 వరకు బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. 66 సూచనలు, అభ్యంతరాలు అందగా.. వీటిలో చాలా అంశాలను బిల్లులో పొందుపరిచారు.

## డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంనే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పు నిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం.ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం.

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్ధతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు






## అందరినీ ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** పోచంపల్లిలోని కూచిపూడి రిథమ్స్ సొసైటీ వ్యవస్థాపకులు నారమల్ల శివ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సారసత్వ పరిషత్ హైదరాబాదులో పోచంపల్లి చిన్నారుల



నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మహతి ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, సంఖ్య శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నారా మల్ల శివప్రసాద్ , తోపాటు చిన్నారులకు శాలువాతో ఘనంగా సత్కరించి నాట్య ప్రవీణ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కూచిపూడి నాట్యగురువులు సజన వల్లభానేని, పలువురు ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.

## హమాలీలకు పండ్లు బెల్లం పంపిణి

**భూదాన్ పోచంపల్లి నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో మార్కెట్ యార్డులో హమాలీలకు గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అరటి పండ్లు బెల్లం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మొగిలి పాక యాదగిరి,



నాయకులు ఎర్ర వెంకటేష్, పబ్బు యాదయ్య, ధీరావత్ వెంకటేష్, గడ్డం చంద్రశేఖర్, ధీరావత్ మహేందర్, శెట్టి సురేష్, రేవల్లి అశోక్, గగులోతు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నిరసనలో అడ్డగూడూర్ ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు

**అడ్డగూడూర్, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన దుండగుడు రాఖేష్ కిషోర్ పై కేసు నమోదుచేసి అరెస్ట్ చేయకుండా అలసత్వం వహిస్తున్న ఢిల్లీ




పోలీసులు తిరును నిరసిస్తూ సామాజిక ఉద్యమాల పితామహుడు ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ పిలుపు మేరకు చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా నేడు 17 న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన దళితుల ఆత్మ గౌరవ నిరసన సభలో అడ్డగూడూర్ ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ మండల అధికార ప్రతినిధి పనుమటి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ లు పాల్గొన్నారు.

## బారసాల వేడుకల్లో పాల్గొన్న శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి

**మోటకొండూరు, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ మానెగల్ల విక్రమ్ ప్రవళిక ముదిరాజ్ కూతురి బారసాల వేడుకలు వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు లోడే చంద్రశేఖర్, గుర్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెలు, మేకలకు వెంటనే నట్టల మందులు పంపిణీ చేయాలి

### జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ

**భువనగిరి, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** గొర్రెల మేకలకు వెంటనే నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం జీఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువన గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దయ్యాల నరసింహ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలుగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయకపోవడంతో, గొర్రెలు నాణ్యత తగ్గి, కాపరులు నష్టపోతున్నారని అన్నారు. కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ఇవ్వాలి. కుక్కల నివారణ చర్యలు చేపట్టాలి. గొర్రెలకు, మేకలకు ఉచిత భీమా సౌకర్యం కల్పించాలి. గొర్రెల కాపరులకు పది లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. జిల్లాలో గొర్రెల దొంగతనాలను అరికట్టాలి. 50 సంవత్సరాలు దాటిన కాపర్లకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి. ఉపాధి హామీలో గొర్ల షెడ్లను నిర్మించాలి. ఫారెస్ట్ భూములలో గొర్రెల మేతకు అనుమతులు ఇవ్వాలి. జిల్లాలో ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు



బండారు నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు మద్దె పురం బాల్ నరసింహ, సహాయ కార్యదర్శి నారీ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు మన్నెబోయిన రాజలింగం, కర్రే మల్లేష్, భీమగోని బాలరాజు, వరి వెంకటేష్,మారగోని జంగయ్య, నెట్టు అంజయ్య, మన్నె బోయిన ఐలయ్య, మేకల మల్లేష్, నరాల రమేష్, మారేపల్లి శేఖర్‌లు పాల్గొన్నారు.

### మునిపంపుల- పల్లివాడ గ్రామాలకు

# గ్రామ పాలనాధికారి (జిపిఓ)ను కేటాయించాలి

### సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**రామన్నపేట, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** మునిపంపుల,పల్లివాడ గ్రామాలకు గ్రామ పాలనాధికారి (జిపిఓ )ను కేటాయించి ప్రజల సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి నగేష్ ప్రభుత్వ యంత్రాంగన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు.

అనంతర వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు నెలకొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో పరిపాలన అందించేందుకు ఇటీవల ప్రభుత్వం నియమించిన గ్రామ పాలనాధికారులు(జిపివో) లను మండలంలో అన్ని గ్రామాలకు కేటాయించి ఈ రెండు గ్రామాలకు కేటాయించకపోవడంతో వివిధ ధ్రువీకరణ పత్రాలు,రెవిన్యూ సమస్యలు పరిశీలన చేసేవారు లేక ప్రజల స్థానిక తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

మండలంలో అన్ని గ్రామాలకు జిపిఓలను కేటాయించి ఈ గ్రామాలకు కేటాయించకపోవడం సరికాదని వెంటనే ప్రభుత్వం



స్పందించి మునిపంపుల-పల్లివాడ గ్రామాలకు గ్రామ పరిపాలన అధికారులను కేటాయించి ప్రజల సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు.

లేనిపక్షంలో గ్రామాల ప్రజలతోటి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,గ్రామ శాఖ నాయకత్వం మేడి ముకుంద, బూడిద మధు, తుర్కపల్లి నరేష్, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### మోత్కూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో

# అభివృద్ధి కృషి చేస్తా..: ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఇటీవల మోత్కూరు మున్సిపాలిటీ 12 వార్డుల అభివృద్ధికి టీ.యు.ఎఫ్. ఐ. డి.సి నుంచి 5కోట్ల రూపాయలు నిధులు మంజూరైయ్యాయి. ఈ నిధులలో 1.75 (ఒక కోటి 75 లక్షలతో) సోమవారం నాడు మున్సిపల్ పరిధిలోని జామ చెట్ల బావిబి కొండాపురం గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డును బి. టి. రోడ్డు మార్చేందుకు బి.టీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకటేశ్వర కాలనీ , అంగడి బజార్ లో సీసీ రోడ్ల నిర్మాణాల పనులను ప్రారంభించారు. అనంతరం జామచెట్లబావి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ గత పదేళ్లు పరిపాలించిన బి.ఆర్.ఎస్. పాలకులు మోత్కూరు మున్సిపల్,మండలాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ఎమ్మెల్యే ఎన్నికైన తొలి ఏడాదిలోనే అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ (సుమారు కిలో మీటర్) వరకు అధ్వానంగా ఉన్న రోడ్డును సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు

తాను ఈ ప్రాంత వాసునని మోత్కూరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్,పబ్లిక్ హెల్త్



డి ఈ మనోహర్, తహశీల్దార్ పి.జ్యోతి, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఏ.ఈ. సురేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహ్మద్ సమీర్ ,పన్నాల శ్రీనివాసరెడ్డి, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ళ సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య ,మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ,గుండగోని రామచంద్రు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, స్థానిక నాయకులు బీసు శ్రీకాంత్ గనగాని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయులు ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భూదాన్ పోచంపల్లిలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రెండు సంవత్సరాలు పి ఆర్ సి పై కాలయాపన జరిగిందని, అన్నారు. 2010 ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఉత్తీర్ణత శాతం తగ్గించాలని, కోరారు. గురుకుల మోడల్ గురుకుల స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని , హెల్త్ కార్డులు జారీ చేయాలని పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి కే వి వి మేరీ, మండల శాఖ అధ్యక్షుడు ఎం. లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.అంజయ్య, సీనియర్ నాయకులు ఎం. శంభు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీ నందు కుంగిన ట్రంక్ లైను రోడ్డును పరిశీలన

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీ నందు కుంగిన ట్రంక్ లైన్ రొడ్డును ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులు మరియు నాయకులచే కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఈ లైన్ అప్పటి జనాభాను ఉద్దేశించి నిర్మించడం జరిగింది అని అన్నారు. ప్రస్తుతానికి జనాభా పెరిగి ఆ లైన్ సరిపోక సామర్దనికి మించి డ్రైనేజి





నీరు వస్తుంది అని పద్మావతి కాలనీ లో కుంగిన డ్రైన్స్ నందు మరమ్మతులు చేస్తున్న పక్కన ఉన్న చెరువులోని నీరు ఇట్టి డ్రైన్స్ లోకి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని అలాగే ఈ డ్రైన్ నీరు పక్కన ఉన్న బాతుల చెరువు, కుమ్మరికుంట చెరువులోకి వెళ్ళడం వల్ల చెరువులు మురికికుంటలుగా మారుతున్నాయి. అని కావున యుద్ధప్రాతిపదికన ట్రంక్ లైన్ పనులు ప్రారంభం చేసి ప్రజలకు డ్రైన్స్ సమస్యల నుంచి విముక్తి కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పనుల నేపథ్యంలో మూడు, నాలుగు రోజులు కాలనీవాసులకు కొంతమేర ఇబ్బందులు



వస్తాయని కావున కాలనీవాసులు అధికారులకు తమవంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పక్కన అడ్డుగా ఉన్న స్తంభం పక్కకు జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి అయ్యాక చెరువులో ఉన్న చెత్త చెదారం తీసివేసి చెరువును సుందరికరణ చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు మహేందర్, వాహిణి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, గుడాల మల్లేశ్ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.






# ఎన్నో ఏళ్లుగా నోచుకోలేని... జామ చెట్లభావి-కొండాపురం గ్రామాల రోడ్డు

# ఎమ్మెల్యే సామేల్ చేతుల మీదుగా బి.టి.రోడ్డుకు శంకుస్థాపన..

- అభివృద్ధికి నోచుకోనున్న ఆరెండు గ్రామాలు....
- చిగురిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు ఆశలు..
- ఆ రెండు గ్రామాలపై"అభివృద్ధికి ఆమడ దూరంలో ఆ రెండు గ్రామాలు" ఇటీవల "వార్త వేదిక సూర్య" దినపత్రిక"లో ప్రత్యేక కథనం........
- కదిలిన ప్రభుత్వ యంత్రాంగం..

**మోత్కూరు, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** సుమారు శతాబ్ద కాలం నుంచి జామచెట్లబావి బిబికొండాపురం (ఈ రెండు గ్రామాల ) మధ్య లో ఉన్న మట్టి రోడ్డుతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దీనికి తోడు సుమారు 40 ఏళ్ల క్రిందటనే అక్కడ బస్సు ఉండే...నేడు లేకపాయే ఇలా అనేక సమస్యలపై "వార్త వేదిక సూర్య దినపత్రిక"లో జూన్ 11న ప్రత్యేక కథనం లో వెలుగులోకి తీసుక వచ్చింది. ఇక్కడ సమస్యలను గుర్తించిన అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుక పోవడంతో ఇటీవల టి.యు.ఎఫ్.ఐ.డి.సి నుంచి 5 కోట్ల రూపాయలు మోత్కూరు మున్సిపాలిటీ లో ఉన్న 12వార్డుల అభివృద్ధికి కేటాయించింది.

ఈ కేటాయించిన నిధులలో 1.75 ( కోటి 75 లక్షలతో) ఇక్కడ ప్రధాన సమస్య ఎదుర్కొంటున్న రెండు గ్రామాల మధ్య ఉన్నా మట్టి రోడ్డును బి. టి.రోడ్డుగా మార్చేందుకు అధికారులు ఏర్పాటు చేయగా.... సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు. ఆ రెండు గ్రామాలలో 1000 మంది జనాభా ఉండగా 700 మంది ఓటర్లు ఉన్నారు. ప్రతినిత్యం వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ మట్టి రోడ్లలో ఎండనక , వాననక ఎన్నో ఏండ్ల నుంచి తీవ్ర ఇబ్బందులకు గురయ్యమని బిటి రోడ్డు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడంతో ఆ రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ రోడ్డును ఆలస్యంగా కాకుండా త్వరతగితిన చేయాలని , అదేవిధంగా ఆ రెండు గ్రామాలలో ఉన్నటువంటి అన్ని కాలనీలలో సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మట్టి రోడ్డును బి.టి. రోడ్డుగా మార్చిన ఎమ్మెల్యే సామేల్ కృతజ్ఞతలు

గ్రామాలే పట్టుగొమ్మలు అంటున్న పాలక ప్రభుత్వాలు ఎన్నికలు వచ్చినప్పుడే తమ గ్రామాలలో ఉన్నట్టువంటి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని వాగ్దానాలు చేసి గాలికే వదిలేశారు. సుమారు వందేళ్ల నుంచి జామ చెట్ల భావిబిబిబి కొండా పురం గ్రామాల ప్రజలు మట్టి రోడ్డుపై పడుతున్న ఇబ్బం దులపై, ఈ రెండు గ్రామాలలో నెల కొంటున్న పలు సమస్యలపై "వార్తా వేదిక సూర్య దినపత్రిక "లో ఇటీవల తీసుకు రావడం పట్ల జామచెట్ల



బావి గ్రామానికి చెందిన పట్టణ కాంగ్రెస్ నాయకులు బీసు భాషా గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. వార్త వేదిక సూర్య దినపత్రికలో వచ్చిన వార్తపై అధికారులు, ప్రజాప్రతితులు స్పందించి సోమవారం నాడు ఎమ్మెల్యే మందుల సామేల్ మట్టి రోడ్డును రోడ్డుగా మార్చేందుకు శంకుస్థాపన చేయడం పట్ల ఎమ్మెల్యే సామేల్‌కు భాషా గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

**– బీసు భాషా పట్టణ కాంగ్రెస్ నాయకులు, జామ చెట్లబావి.**

## మోత్కూరు నుండి జామచెట్ల బావి కొండాపురం గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలి

సుమారు 40 ఏళ్ల క్రితమే కొండాపురం మీదుగా జామచెట్లబావికి జనగామ, ఆలేరు బస్సులతో అనేక బస్సులు నడిచాయి... ఆ సమయంలో మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి కూడా లేదు..... మోత్కూరు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ప్రజలు జామచెట్లబావి గ్రామానికి వచ్చి బస్సులలో ప్రయాణించేవారు. కాలం మారుతున్న కొద్దీ నేడు రెండున్నర దశాబ్దాల నుంచి ఈ రెండు గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..... ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు రెండు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరుతున్నాం .ఈ రెండు గ్రామాల మధ్య ఉన్నట్టువంటి పలు అంశాలతో పాటు ఈ విషయాన్ని ఇటీవల "వార్త వేదిక సూర్య" దినపత్రిక వచ్చిందని ఈ పత్రిక చొరవతో నేడు మట్టి రోడ్డుకు బి. టి మార్చేందుకు మోక్ష్యం లభించింధని కొండాపురం గ్రామానికి చెందిన మన్నె నాగార్జున పేర్కొన్నారు.... తమ సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన "వార్తా వేదిక సూర్య "దినపత్రిక" ప్రతినిధి"కి నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు.







# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం..

**కోరుట్ల, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మండలనికి చెందిన లబ్ధిదారులకు మొత్తం ?7,98,000/- (ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల రూపాయల) విలువ గల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ కే.సీ.ఆర్ సంకల్పంతో తెలంగాణలో జరిగిన విప్లవాత్మక మార్పులు ఈరోజు ప్రతి ఇంటికీ చేరినాయన్నారు.కే.సీ.ఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పేద ప్రజల జీవన ప్రమా ణాలను మార్చే పథకాలను ప్రవేశపెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని గుర్తుచేశారు.

మాత–శిశు మరణాలను తగ్గించడానికి పౌష్టికాహార (న్యూట్రిషన్) కిట్లు ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శమన్నారు. ఆ పథకాన్ని ఇప్పుడు ప్రభుత్వం నిలిపివేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. తాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందింది బీఆర్ఎస్ పాలన వల్లేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ జీడీపీ దేశంలో అగ్రస్థానానికి చేరిందని, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపింది కే.సీ.ఆర్ నాయకత్వమేనని అన్నారు.

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చిన రెసిడెన్షియల్ స్కూళ్లు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన 200 మైనారిటీ గురుకులాలు బీఆర్ఎస్ హయాంలోనే స్థాపించబడ్డాయని చెప్పారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఘన విజయంతో గెలిపించి, కే.సీ.ఆర్ గారి సంక్షేమ పాలనను తిరిగి తీసుకురావాలని ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. కే.సీ.ఆర్ దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం, సంక్షేమంపై చూపిన కట్టుబాటు గురించి ఎమ్మెల్యే వివరించారు..







# భళా... పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాలు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 17 (వార్త వేదిక సూర్య):** పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు ఖండంతర ఖ్యాతి చెందిందని, కళాకారుల నైపుణ్యం అద్భుతమని సస్మిర ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్ టెక్స్టైల్ ముంబైకి చెందిన విద్యార్థుల బృందం కొనియాడింది. సోమవారం భూదాన్ పోచంపల్లి లోని టూరిజం పార్క్, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంప్లెక్స్ ను ఫ్యాషన్ డిజైన్స్‌కు చెందిన 49 మంది ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల బృందం సందర్శించారు. టూరిజం లో పట్టు చీరల తయారీ ప్రక్రియ, చేనేత మగ్గాలు, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను తిలకించారు.

పోచంపల్లి చేనేత కళాకారులు రూపొందిస్తున్న అద్భుతమైన డిజైన్లు, చూసి కళాత్మక ప్రతిభను ప్రశంసించారు. చేనేత సహకార సంఘం, ఏకేఎల్ బి కాంప్లెక్స్‌లో చేనేత పట్టుచీరల నవ్యత నూతన డిజైన్లను పరిశీలించారు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలతో ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని, అందుకోసం తెలంగాణలోని పోచంపల్లి పుట్టపాక ప్రాంతాల్లో సందర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీలు ప్రదీప్, ప్రియాంక, సౌదామీర్, మిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.






## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**వలిగొండ, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 28వ బ్రహ్మోత్సవాలు సందర్భంగా డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి సాధన యూఎస్ఏ వారి ఆధ్వర్యంలో, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకుశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా యాదగిరిగుట్ట ప్రధాన అర్చకులు కారంపొడి నరసింహ చార్యులు అర్చకుల ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు, పైళ్ల మల్లారెడ్డి కుటుంబ సభ్యులు మరియు అన్నప్రసాద కార్యక్రమం పైళ్ళ సంజీవరెడ్డి,మనోరమ్మ, కుటుంబ సభ్యులు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, అర్చకులు, గ్రామ ప్రజలు, మహి ళలు, భక్తులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** కోరుట్ల మండలం జోగినపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తయి గ్రామానికి చెందిన పసుల అన్నపూర్ణ కృష్ణ ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్





పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అన్నపూర్ణ కష్టాలలో అభినందించారు నియోజకవర్గంలో మరిన్ని ఇల్లు త్వరలోనే మంజూరు కానున్నట్టు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు అనంతరం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటుబ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెనుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గంయువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్ ఇంద్రల హరీష్ అశోక్ సైదు గంగాధర్ భల్వన్త్ రెడ్డి మహేష్ జనార్ధన్ రాహుల్ రెడ్డి తదితరకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, నవంబర్ 17(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురంలో. నిరుపేద కుటుంబానికి చెందిన కన్నె ఈశ్వరమ్మ ఈ నెల 16 రాత్రి ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబమైన



ఈశ్వరమ్మ మృతదేహానికి కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం సోమవారం నాడు పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు కోక బిక్షం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో చింతల చిన్న వెంకట్ రెడ్డి, భూపతి బుచ్చి రాములు,గిరగాని వెంకన్న, ఆకుల చిన్న రవి, పారుపల్లి కృష్ణబాబు,వేముల వెంకన్న చుక్క నరేందర్, ఎం.డి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.






## మాజీ ఎంపీటీసీ బడక నీళ్ల మల్లయ్యని సుద్దాల గ్రామ అఖిలపక్ష నాయకుల పరామర్శ

**ప్రజా నాయకునికి పరామర్శ త్వరగా కోలుకోని ప్రజా క్షేత్రంలోకి రావాలని అభిమాన నాయకుల ఆకాంక్ష.**

గుండాల, నవంబర్ 17 (వార్తా వేదిక సూర్య): గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన మజి ఎంపీటీసీ బడక మల్లయ్య కి ఇటీవల ఎడమ చేతికి గాయం అయినా సందర్భంగా విషయం తెలుసుకున్న సుద్దాల గ్రామ అఖిలపక్ష నాయకులు హైదరాబాద్ తన నివాసం కి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం మంచి డాక్టర్ ను సంప్రదించి త్వరగా కోలుకోవాలని కోరారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బడక మల్లయ్య కి వేణుగోపాల స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చిరకాలం ప్రజక్షేత్రంలో ప్రజాసేవలో కొనసాగాలని. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్య క్రమంలో పాల్గొన్న సుద్దాల బి ఆర్ గ్రామాషాక అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్, మాజీ బి ఎస్ ఎఫ్ కమాండర్ దళం బత్తిని రవి గౌడ్, మాజీ కో ఆప్షన్ దంతురి మల్లయ్య గౌడ్, రైతు మార్కెట్ కమిటీ నెంబర్ వట్టిపల్లి ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ వట్టిపల్లి కుమారా స్వామి, తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గడ్డమీది పర్శరాములు గౌడ్, జై గౌడ్ నాయకులు బత్తిని బిక్షం గౌడ్, గడ్డమీది వెంకన్న, తదితరులు పాల్గొని పరామర్శించారు.

## అంగరంగ వైభవంగా బత్తిని వారి పెండ్లి పిలుపు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన సుద్దాల గ్రామ ప్రముఖులు మిత్రులు శ్రేయోభిలాషుల అఖిలపక్ష నాయకుల బృందం**

గుండాల, వార్తవేదిక సూర్య సోమవారం 17: గుండాల మండల సుద్దాల గ్రామానికి చెందిన బత్తిని ప్రభాకర్ గౌడ్ కుమారుని వివాహ కార్యక్రమానికి సుద్దాల అఖిలపక్షం నాయకులు పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన



వధూవరులను ఆశీర్వదించి పెళ్లి అనే పవిత్ర బంధం దేవుడు కల్పించిన గొప్ప వరం అని నాయకులు పేర్కొంటూ, నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోశాలతో, ఆనందంతో నిండిన దాంపత్య జీవితం వారు గడపాలని సుద్దాల అఖిలపక్షం నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ గౌడ్, మాజీ ఉప సర్పంచ్, బత్తిని ఐలయ్య గౌడ్, సుద్దాల బి ఆర్ గ్రామాషాక అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్, మాజీ బి ఎస్ ఎఫ్ కమాండర్ దళం బత్తిని రవి గౌడ్, మాజీ కో ఆప్షన్ దంతురి మల్లయ్య గౌడ్, రెండు తెలుగు రాష్ట్రాల INTUC జనరల్ సెక్రటరీ బత్తిని అర్జున్ గౌడ్, సుధాకర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, దయాకర్ గౌడ్, రైతు మార్కెట్ కమిటీ నెంబర్ వట్టిపల్లి ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ వట్టిపల్లి కుమారా స్వామి, తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గడ్డమీది పర్శరాములు గౌడ్, జై గౌడ్ నాయకులు బత్తిని బిక్షం గౌడ్, గడ్డమీది వెంకన్న, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## చందేపల్లిలో శివాలయంలో ప్రత్యేక పూజలు

మోటకొండూరు, నవంబర్ 17(వార్త వేదిక సూర్య): మండలంలోని చందేపల్లి గ్రామంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సోమవారం ఉదయం శివాలయంలో భక్తిశ్రద్ధలతో



పూజలు నిర్వహించారు. సాయంత్రం దీపోత్సవ కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుదగాని జయరాములు గౌడ్, శివాలయం ఆలయ అర్చకులు ఆకుల కోటేశ్వర్, భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ సిపిఐ ధ్యేయం

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి**

చౌటుప్పల్, నవంబర్ 17(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో సీపీఐ బస్సు జాతా కరపత్రం ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, కార్మిక రైతు ఉద్యమాలలో పోరాటాలను ప్రజలకు వివరించేందుకు సామాజిక న్యాయం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, సీపీఐ వందేళ్ల ప్రచార బస్సు జాత గద్వాల నుండి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాయకత్వం వహిస్తూ ప్రారంభమైన ప్రచార బస్సు జాత ఖమ్మంలో ముగుస్తుందని తెలిపారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్ల ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి బస్సు జాతర నిర్వ



హించడంజరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్, మూసి, కలుషిత జలాలతో పరిశ్రమలతో పరిశ్రమల రసాయనాల కాలుష్య ప్రాంతంగా మారడంతో పుట్టిన శిశువు నుండి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక గ్రామాలలో ఫ్లోరైడ్‌తో జీవచ్ఛవాలుగా బతికి ఉన్న శవాలుగా మారారని అన్నారు. సాగు, త్రాగు నీరుకై ప్రాజెక్టులు నిర్మించి ఈ ప్రాంతం సస్యశ్యామలం కోసం మూడు దశలుగా సీపీఐ పాదయాత్ర నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగేలా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈ నెల 19న చౌటుప్పల్ పట్టణానికి విచ్చేస్తున్న బస్సు జాత బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహి రంగ సభ ఎంతో అట్టహాసంగా జరగనున్నాయని ఈ సభలో 45 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. భవిష్యత్తులో వామపక్ష ఐక్యత ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రండి నరసింహ, నీళ్ల బిక్షపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధులు, వికలాంగుల సంక్షేమం కోసం పకడ్బందిగా చట్టాలు అమలు

**-లీగల్ సెల్ ప్యానల్ లాయర్ బి.డేవిడ్**

రామన్నపేట, నవంబర్ 17(వార్త వేదిక సూర్య): వృద్ధులు, వికలాంగుల కోసం చట్టాలు పకడ్బందీగా అమలు జరుగుతున్నాయని లీగల్ సర్వీసెస్ ప్యానల్ లాయర్ బి.డేవిడ్ అన్నారు. మండలంలోని కక్కిరేణి గ్రామ పంచాయితీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమ శంకర్ సమక్షంలో పేరెంట్స్ మరియు సీనియర్ సిటిజన్ యాక్ట్ -2007 ఉద్దేశించి లీగల్ సెల్ ప్యానల్ లాయర్ బి.డేవిడ్, సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి



అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు ప్రజలకి వృద్దులు, వికలాంగుల చట్టాలపై అవగాహన కల్పించడం తో పాటు పిల్లలు, బాల బాలికలు కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, గృహ హింసా చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ వంటి అనేక చట్టాలు ఉన్నాయని ప్రతి వ్యక్తి అన్ని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.

ఎలాంటి సమస్యలు ఉన్న లీగల్ సర్వీసెస్ సేవలు వినియోగించుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, గ్రామస్తులు పిట్ట సోమిరెడ్డి, సోమనబోయిన ఆదినారాయణ, సోమేశ్వర రావు, చింతం శ్రీనివాస్, కొంపల్లి అనిత, వంశీ, నర్సింహ, కిషన్ అంజయ్య, కవిత, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ హనుమాన్ ఇంజినీరింగ్ వర్క్స్‌తో మాన్యుఫ్యాక్చరింగ్ భాగస్వామ్య ఒప్పందం

మొయినాబాద్, నవంబర్ 17 (వార్తా వేదిక సూర్య) : ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ టెక్నాలజీలలో ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన ఇన్ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ (లండన్), నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన ప్రెసిషన్ ఇంజినీరింగ్ సంస్థ హనుమాన్ ఇంజినీరింగ్ వర్క్స్ (హైదరాబాద్) తో ఒక స్ట్రాటజిక్ మాన్యుఫ్యాక్చరింగ్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఇది అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసే ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం యుకె-ఇండియా ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీ రంగాలలో సహకారాన్ని మరింత బలపరుస్తుందన్నారు. ఈ ఒప్పందం కింద హనుమాన్ ఇంజినీరింగ్ వర్క్స్ సంస్థ ఇన్ఫోర్టెకార్ప్కు ప్రెసిషన్ ఇంజినీరింగ్ భాగాలు, ఏరోస్పేస్ కంపోనెంట్లు క్రిటికల్ సబ్-సిస్టమ్స్ తయారీలో ప్రధాన భాగస్వామిగా పనిచేస్తుందని ఏరోస్పేస్, డిఫెన్స్ (ఇండియా), ఇన్ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్ హెడ్ రాజు కీరచిపల్లి అన్నారు. ఈ భాగస్వామ్యం మా దేశంలో అడ్వాన్స్ తయారీ సామర్థ్యాలను విస్తరించడంలో కీలక పాత్ర



పోషిస్తుందని తెలిపారు. మా గ్లోబల్ కస్టమర్లకు అత్యుత్తమ నాణ్యతను అందించాలన్న మా దృష్టికి ఇది పూర్తిగా అనుగుణంగా ఉందని పోద్దుంపల్లి సాయి కుమార్, డైరెక్టర్, హనుమాన్ ఇంజినీరింగ్ వర్క్స్ వ్యవస్థాపకులు పోద్దుంపల్లి అంజనేయులు అన్నారు.



## స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**కందుకూర్ పరిధిలో రోడ్డు ప్రమాదం ఒక వ్యక్తి మృతి, ఒకరికీ గాయాలు**

మహేశ్వరం, నవంబర్ 17 (వార్తా వేదిక సూర్య): మహేశ్వరం నియోజకవర్గ కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరొక వ్యక్తికి గాయాలు అయినాయి. కందుకూర్ సిఐ, సీతారాం, తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 17.10.2025 నాడు సాయంత్రం కేషంపేట మండలం బైరఖాన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ తండ్రి మల్లయ్య, వయస్సు 50 సం.లు అను వ్యక్తి మరియు అదే గ్రామానికి చెందిన దన్నడి శేకర్ యాదవ్ తండ్రి కిష్టయ్య, వయస్సు 48 సం.లు అను ఇద్దరు కలిసి వారి యొక్క మోటార్ సైకిల్ పై కందుకూర్ నుండి బైరఖాన్ పల్లి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో జైత్వారం గ్రామం దాటిన సాయంత్రం 05:00 గంటలకు వారికి ఎదురుగా వస్తున్న క్రెక్ స్కూల్ బస్సు డ్రైవరు తన బస్సును అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి బైక్ కు టక్కరు ఇవ్వగా బైక్ పై ఉన్న ఇద్దరు క్రిందపడగ, బైక్ నడిపిన కుమ్మరి నారాయణ తలకు, కాళ్ళకు, చేతులకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు, బైక్ వెనకాల కూర్చున్న శేకర్ యాదవ్ కు కూడా కాళ్ళకు రక్త గాయాలు అయినాయి. వెంటనే గాయపడిన శేకర్ ను చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ట్రిడెంట్ ఆసుపత్రికి అంబులెన్సు లో తరలించినారు. ఇట్టి ప్రమాదములో చనిపోయిన కుమ్మరి నారాయణ, ను పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినారు. ఈ ఘటనపై మృతుని బంధువులు ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ

మోటకొండూరు/వార్త వేదిక సూర్య: తెలంగాణ మన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు భువనగిరి ఎల్లయ్య ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలో ఈనెల నెలలో 21వ తేదీన జరిగే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ మన ముదిరాజ్ సంఘం ఆవిర్భావ దినోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు జోరుక ఎల్లేష్ ముదిరాజ్ . మోటకొండూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ వైస్ చైర్మన్ గిరబోయిన మల్కయ్య ముదిరాజ్. చాడ మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు గుర్రాల మల్లయ్య ముదిరాజ్. చాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు గుర్రాల కిష్టయ్య ముదిరాజ్. కార్యదర్శి చొప్పరి సోములు ముదిరాజ్. పాల్గొన్నారు చాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దొంతి శ్రీనివాస్ ముదిరాజ్. దిలావర్పూర్ మత్స్య సొసైటీ అధ్యక్షులు సొప్పరి మారయ్య ముదిరాజ్. బరిగెల నరసింహ ముదిరాజ్. ఇట్టబోయిన నరసింహ ముదిరాజ్. తాడబోయిన శ్రీను ముదిరాజ్ .గిరబోయిన మల్కయ్య ముదిరాజ్. బరిగెల గణేష్ ముదిరాజ్ .బోల్ల శ్రీను ముదిరాజ్. మారబోయిన జాంగిర్ ముదిరాజ్. దొంతర పోయిన దేవేందర్ ముదిరాజ్. బరిగల యాదయ్య ముదిరాజ్. బరిగల వీరయ్య ముదిరాజ్ తదితర ముదిరాజ్ కుటుంబ సభ్యులు మత్స్య సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

**మున్సిపల్ అధికారుల లాలూచీ..**

## భువనగిరి పట్టణంలో సెల్లార్లను కిరాయిలకు ఇస్తున్న యాజమాన్యాలు

**- సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ**

యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 17 (వార్త వేదిక సూర్య): మున్సిపల్ అధికారుల లాలూచీతో పార్కింగ్ కోసం ఉన్న సెల్లార్లు కిరాయిలు ఇస్తున్నారు సిపిఎం పట్టణ కమిటీ సమావేశానికి వనం రాజు అధ్యక్షతన జరిగింది. భువనగిరి పట్టణంలో సెల్లార్లను యాజమాన్యాలు





కిరాయిలకు ఇచ్చి లాభాలు పొందుతున్నారు సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. మున్సిపల్ అధికారులు యజమానియాలకు లాలూచీపడి సెల్లార్లను కిరాయికి ఇస్తు లాభాలు గడిస్తున్నారు భువనగిరి పట్టణం జిల్లా ఏర్పడి నుండి ప్రజల రద్దీ పెరిగినది అనేక ప్రమాదాలు గురవుతున్నారు మెయిన్ రోడ్లలో 10 ఫీట్లు మడిగే చిన్నగా ఉంటే స్థలంలో ముందు 20 ఫీట్లు జరిగి రేకుల షెడ్లు పర్మెంటుగా వేసుకున్నారు వీటివలన అనేక ప్రమాదాలు జరుగుచున్నవి టర్నింగ్ ఏరియాలలో ట్రాఫిక్ పోలీసులు ఉండేటట్లు అధికారులు చూడాలి నెల రోజుల క్రితం మున్సిపల్ అధికారులు సెల్లార్లు ఉన్నవారికి నోటీసులు ఇచ్చి లాలూచీపడి చేతులు దులుపుకుంటున్నారు పై అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు వెంటనే సెల్లార్లను ఖాళీ చేయించి ఒక సెక్యూరిటీ గాడ్సను పెట్టి పార్కింగ్ అయ్యేటట్లు యజమాన్యాలకు సూచనలు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ నాయకులు కోరుతున్నారు వారం పది రోజులలో సెల్లార్లను ఖాళీ చేయించుకుంటే మున్సిపల్ ఆఫీస్ ముందు ప్రజలచే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు సిపిఐఎం పట్టణ కమిటీ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్ వోల్దాస్ అంజయ్య చింతల శివ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 17 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 300 కు ఇందిరమ్మ ఇళ్లకు గాను వివిధ నిర్మాణ దశల్లో ,రూఫ్ లెవెల్100 ఇండ్లు, లెంటల్ లెవల్లో 160 ఇండ్లు, మరియు నిర్మాణం పూర్తయిన ఇండ్లు మూడింటిలో రెండింటిని (ఆవుల మమత వైఫ్ ఆఫ్ రాజు చిన్న కొండూరు రోడ్ హనుమాన్ టెంపుల్ పక్కన నిర్మించుకున్న ఇంటిని మరియు శ్యామల అన్నపూర్ణ శివాజీ నగర్, బక్క సత్తమ్మ మున్సిపల్ కార్మికురాలు ఇండ్ల నిర్మాణాలను) పర్యవేక్షించడం సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రామ్ నారాయణమూర్తి బిల్ కలెక్టర్ భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్ మరియు మున్సిపల్



సిబ్బంది పాల్గొనడం జరిగింది.




## ముస్లిం మత పెద్ద మరణం ముస్లిం సమాజానికి పెద్ద లోటు

**దేవరకొండ ముస్లిం మత పెద్ద ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి సాహెబ్ మృతికి నివాళులు అర్పించిన కేతావత్ భిల్యా నాయక్**

**దేవరకొండ, నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ జామియాతుల్ ఉలేమా నేత, ప్రముఖ ముస్లిం మత పెద్ద ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి సాహెబ్ అకస్మిక మరణం దేవరకొండ ముస్లిం సమాజంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా భీల్యా నాయక్ మాట్లాడుతూ



ముఫ్తి సాహేబ్ యొక్క సరళమైన జీవన విధానం, ఆధ్యాత్మిక సేవలను స్మరించుకున్నారు. సమాజ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరవలేనిదని అభిప్రాయపడ్డారు. ముఫ్తి జావిద్ హుస్సేన్ ఖాస్మి సాహేబ్ సమాజానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని, ఆయన మరణం ముస్లిం సమాజానికి పెద్ద లోటని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ సానుభూతిని తెలియజేశారు. ఉ కార్యక్రమంలో జాని బాబ,నజీర్,హరి నాయక్, ముస్లిం మతపెద్దలు, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## దాచేపల్లి పద్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):** చింతపల్లి మండల కేంద్రంలో దాచేపల్లి మధు మాతృమూర్తి శ్రీమతి దాచేపల్లి పద్మ మృతిచెందిన విషాదకర సంఘటనపై దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ విచారం వ్యక్తం చేశారు సోమవారం ఆయన వ్యక్తిగతంగా వెళ్లి పద్మ భౌతిక దేహానికి పూలమాల అర్పించి ఘనంగా నివాళులర్పించారు



తరువాత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కుటుంబానికి జరిగిన ఈ నష్టం భర్తీ చేయలేనిదని, ఈ కఠిన సమయంలో భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ సర్పంచ్ ముచర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.


## భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 17వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**మల్లం మహేష్ డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి**

**నల్లగొండ, నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా 17వ మహాసభలను నవంబర్ 20, 21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ దేశభక్తి భావాలతో దేశ సమైక్యత సమగ్రత కోసం పాటుపడుతుంది, మా దేహం ముక్కలైన దేశం ముక్కలు కానీవం అంటూ 46 ఏళ్లుగా దేశ రక్షణకై అనేక



త్యాగాలు చేసింది డివైఎఫ్ఐ. అట్లాంటి దేశభక్తి గల డివైఎఫ్ఐ సంఘం 17వ నల్గొండ జిల్లా మహాసభలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణం లో నవంబర్ 20, 21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో దాదాపు 400 మంది ప్రతినిధులతో మహాసభలను నిర్వహించడం జరుగుతుంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ శాతం పెరిగిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతని మత విద్వేషాలు రెచ్చగొట్టి ఉద్యోగాల మాట ఎత్తకుండా కాలం వెల్లదిస్తుంది. ఈ మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను చర్చించి పోరాటాల రూపకల్పన చేయనున్నాం. ఈ మహాసభలకు యువతి యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం రవినాయక్, పతని. శ్రీను, పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్,కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



**దేవరకొండ, నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):**
**దేవరకొండ ప్రముఖ ముస్లిం మత పెద్ద ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి సాహెబ్ మృతికి నివాళులు అర్పించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

## మల్లేపల్లి బస్టాండ్ సమీపంలో వారాహి హోటల్ ప్రారంభం

**ప్రత్యేక అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ, నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన వారాహి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం సందడిగా జరిగింది. హోటల్ యజమానులు మాల్గిరి రెడ్డి యాదగిరి రెడ్డి ఆహ్వానం మేరకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రత్యేక అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు.

హోటల్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో, ప్రజలకు నాణ్యమైన ఆహార సేవలు అందించడంలో ఇలాంటి హోటళ్లు కీలక పాత్ర పోషిస్తాయని, యువతలో వ్యాపార సృష్టి మరియు స్వయం ఉపాధి అవకాశాలు



పెరగడం సమాజ ప్రగతికి సానుకూల సూచిక అని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించే దిశగా హోటల్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం అని అభినందించారు

హోటల్ యజమానులు మాల్గిరి రెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యేని



ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, మల్లేపల్లి ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):** ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలన్నారు. ఈ సోమవారం మొత్తం 129 ఫిర్యాదులు రాగా,73 పిర్యాదులు జిల్లా అధికారులకు,56 రెవిన్యూ శాఖకు వచ్చాయి.

ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వర్షం కారణంగా గ్రామాలలో నీరు నిలువ లేకుండా చూడాలని,





డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పూర్తిగా శానిటేషన్ చేయాలని. చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి , చండూర్ ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం..

## మార్కెట్ యార్డుల్లో పత్తి

**- బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ**

**చౌటుప్పల్, నవంబర్ 17 (వార్త వేదిక సూర్య):**

ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం



రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయి.

నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభానికి అద్దం పడుతోంది. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నది. మద్దతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని నష్టాల పాలవుతున్నారు రైతులు.

రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ బిజెపి, ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాను.



## కార్తీక మాస ఆర్యవైశ్య వన భోజనాల మహోత్సవం

**గట్టుప్పల, నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల తేరటపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస సోమవారం నల్గొండ లోని పానగల్లు ఛాయ సోమేశ్వర ఆలయం నందు వన భోజన మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. నేలంటి గురునాధం-ముత్యాలమ్మ గార్ల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కోడలు వీర శంకర్ అరుణ ఆధ్వర్యంలో కార్తిక మాస వన బోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎస్. పురుషోత్తం, గౌరవ అధ్యక్షుడు ఎన్.స్వామి ,ఉపాధ్యక్షుడు ఎన్. నరేందర్, కార్యదర్శి ఎన్.వెంకటేశం, గజావెల్లి లక్ష్మయ్య ,నరసింహ, మోహందాసు, హరినాథ్,ఎన్ ప్రభాకర్, రామకృష్ణ, సురేష్, రాజు,రవి,రమేష్,నర్సింహ, సంఘ సభ్యులు , తది తరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ పాఠశాలలో ఘనంగా కోటి దీపోత్సవం

**చౌటుప్పల్, నవంబర్ 17 (వార్త వేదిక సూర్య):**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లో ఉన్న ట్రినిటీ హై స్కూల్‌లో కార్తీక మాసం చివరి సోమవారం రోజున కోటి దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రినిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని









మంజుల హాజరై కోటి దీపోత్సవం పూజా నిర్వహించి అనంతరం విద్యార్థుల చేత దీపం వెలిగించారు ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ కార్తీక మాసంలో సోమవారం రోజున జ్యోతి వెలిగించడం వలన మనసులో చెడు వదిలి మంచి ఉత్తేజం ఏర్పడుతుంది అని అన్నారు అలాగే విద్యార్థులచే జ్యోతులు వెలిగించడం వలన విద్యార్థుల మనోవికాసం ఉత్తేజమైందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కృష్ణారావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్**

**దేవరకొండ, నవంబర్ 17(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ పట్టణం లోని తులచ్చమ్మ కుంటలో ఉన్న ప్రసన్నంజనేయ స్వామి దేవాలయం లో బి ఆర్ ఎస్ యువ నాయకుడు తన అనుచరుడు నేనావత్ నాగార్జున నాయక్ సోదరుడి కుమారుడు నేనావత్ అయాన్ష్ నాయక్ జన్మదినం సందర్భంగా దేవాలయంలో స్వాములకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న



బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామి ఆశీర్వచనంని అందజేశారు. గురు స్వాములు శాలువాతో సత్కరించారు ఈకార్యక్రమంలో గిరి గురు స్వామి ,నీలా రవి కుమార్ , గెల్వయ్య , ఎన్ ఎన్ చారి , పులకరం గణేష్ , నగేష్ , కుంభం శ్రీను , హతిరాం, కేతావత్ హరిలాల్, నేనావత్ కళ్యాణ్ నాయక్ , నేనావత్ బలరామ్ , నేనావత్ జైపాల్ నాయక్ , నేనావత్ నాగార్జున, అంజి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం

**చౌటుప్పల్, నవంబర్ 17 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తెలంగాణ రెసిడెన్షియల్ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి విజిత విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని అన్ని రంగాలలో విద్యార్థులు ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా విద్యార్థులు వారి అనుభవాలను వ్యక్తపరుస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర విశిష్టమైందని కొనియాడారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.











www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# మైఖెల్ వాన్ నోటి దురుసు

భారత్ అంటే ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖెల్ వాన్ మరోసారి తన నోటికి పని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన పరాజయంపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అనుకూలంగా ఉండే పిచ్‌లను తయారు చేసుకొని ప్రత్యర్థులను ఓడించాలని భావిస్తే ఇలాంటి పరాజయాలే ఎదురవుతాయని శాపనార్థాలు పెట్టాడు. టీమిండియాకు తగిన శాస్తి జరిగిందని ట్వీట్ చేశాడు.'ఇలాంటి చెత్త పిచ్‌ను తయారు చేసినందుకు వరల్డ్ ఛాంపియన్స్ చేతిలో మీరు ఓడిపోవాల్సిందే.'అని మైఖెల్ వాన్ ట్వీట్ చేశాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్‌ను తయారు చేయించుకున్న టీమిండియా నలుగురి స్పిన్నర్లతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాను ఓడించాలనుకుంది. అందుకు తగ్గట్లుగానే తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకొని తొలి రెండు రోజుల ఆటలో పూర్తి ఆధిపత్యం చెలాయించింది.మ్యాచ్ ప్రారంభానికి నాలుగు రోజుల ముందు నుంచి పిచ్‌పై వాటరింగ్ చేయకపోవడంతో బ్యాటింగ్‌కు ప్రతికూలంగా మారింది. పిచ్‌పై పగుళ్లు ఏర్పడి తొలి రోజు నుంచే బంతి టర్న్ అవ్వడంతో పాటు అనూహ్యంగా బౌన్స్ అయ్యింది. దాంతో పరుగులు రాబట్టేందుకు బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. అయితే తమ గోతిలో తామే పడ్డట్లు టీమిండియా ఈ స్పిన్ ఉచ్చును తమ మెడకే బిగించుకొని మూల్యం చెల్లించుకుంది. నాలుగో ఇన్నింగ్స్ సమయంలో పిచ్ మరింత ప్రమాదకరంగా మారడంతో భారత బ్యాటర్లు 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని చేధించలేకపోయారు.మరోవైపు ఈ పిచ్‌పై వచ్చిన విమర్శలను గంభీర్ తప్పుబట్టాడు. ఈ పిచ్ మరీ అంత ప్రమాదకరంగా లేదని, ఓపికగా బ్యాటింగ్ చేస్తే పరుగులు రాబట్టవచ్చని చెప్పాడు. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. గతంలో స్పిన్ బౌలింగ్ ఆడలేకనే న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరోసారి స్పిన్ ఉచ్చులోనే పడి మూల్యం చెల్లించుకుంది. భారత క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్లీన్ స్వీప్ అయ్యింది.

## ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా

# సంగక్కర




ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలన్నీ పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నాయి. మెగా ఆక్షన్‌కు ముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను సెట్ చేసుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో, ఒక టాప్ ఫ్రాంచైజీ పెద్ద సంచలనమే సృష్టించింది. గత సీజన్ (2025)లో ఇండియన్ లెజెండ్‌ను ఎంతో ఆర్భాటంగా హెడ్ కోచ్‌గా తెచ్చుకున్న ఆ టీమ్, ఇప్పుడు ఈ సీజన్‌కు అతన్ని పక్కనపెట్టింది. ఆ ప్లేస్‌లోకి, తమ పాత కోచ్‌నే మళ్లీ వెనక్కి రప్పించింది. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోమవారం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు తమ హెడ్ కోచ్‌గా శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర తిరిగి వస్తున్నట్లు ప్రకటించింది. 2025 సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా, ఇప్పుడు ఒక్క సీజన్ తర్వాతే అతన్ని తప్పించి, మళ్లీ పాత కోచ్‌కే బాధ్యతలు అప్పగించారు. సంగక్కర 2021 నుంచి 2024 వరకు హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతని కోచింగ్‌లోనే రాజస్థాన్ 2022లో ఫైనల్ చేరింది, 2024లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మళ్లీ అదే ఫామ్ రిపీట్ చేయాలని టీమ్ భావిస్తోంది.సంగక్కర కేవలం హెడ్ కోచ్‌గానే కాదు, తన పాత రోల్ అయిన 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కూడా కొనసాగుతాడు. ఈ డ్యూయల్ రోల్‌పై ఫ్రాంచైజీ ఓనర్ మనోజ్ బదాలే క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుత స్టేజ్‌లో జట్టుకు ఏం కావాలో చూశాం. సంగక్కర నాయకత్వం, జట్టుతో అతనికి ఉన్న బాండింగ్, రాయల్స్ కల్చర్ గురించి అతనికున్న లోతైన అవగాహన ఇవన్నీ జట్టుకు సరైన స్థిరత్వాన్ని ఇస్తాయని నమ్మాం," అని అన్నారు. ఒక లీడర్‌గా సంగక్కరపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతని ప్రశాంతత, తెలివితేటలు జట్టును నెక్స్ట్ ఫేజ్‌కు తీసుకెళ్తాయని బదాలే తెలిపారు.హెడ్ కోచ్ మార్పుతో పాటు, మిగిలిన కోచింగ్ స్టాఫ్‌లో కూడా రాజస్థాన్ రాయల్స్ కీలక మార్పులు చేసింది. విక్రమ్ రాథోడ్‌కు ప్రమోషన్ ఇస్తూ 'లీడ్ అసిస్టెంట్ కోచ్'గా నియమించింది. అయితే, న్యూజిలాండ్ మాజీ పేసర్ షేన్ బాండ్ మాత్రం బౌలింగ్ కోచ్‌గా యథాతథంగా కొనసాగుతాడు. వీరితో పాటు, ట్రెవర్ పెన్నీ అసిస్టెంట్ కోచ్‌గా, సిద్ లహిరి పెర్ఫార్మెన్స్ కోచ్‌గా తిరిగి జట్టులోకి వచ్చారు. మొత్తం మీద, ద్రవిడ్‌ను పక్కనపెట్టి, సంగక్కర లీడర్‌షిప్‌లో 2026 సీజన్‌కు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని రాజస్థాన్ రాయల్స్ గట్టిగా ఫిక్స్ అయిన[illegible]ంది.ఈ కోచింగ్ మార్పు ఇప్పుడు ప్లేయర్లపై పెద్ద ఇంపాక్ట్ చూపించనుంది. రాహుల్ ద్రవిడ్ వచ్చి ఒక్క సీజన్ మాత్రమే అవ్వడంతో, అతను సెట్ చేసుకున్న ప్లాన్స్ అన్నీ పక్కకు వెళ్లినట్లే. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితమే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ టీమ్‌ను వీడిన టైమ్‌లో, ఇప్పుడు కోచ్‌ను కూడా మార్చడం గమనార్హం. జట్టుకు ఒక 'స్ట్రాంగ్' లీడర్‌షిప్ అవసరం. ఇక ఇప్పుడు సంగక్కర రీ ఎంట్రీ కీలకం కానుంది. అతను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా, హెడ్ కోచ్‌గా రెండు బాధ్యతల్లో ఉండటంతో జట్టు మళ్లీ కొత్తగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. మొదటి ట్రోఫీని అందుకున్న రాజస్థాన్ ఇప్పటివరకు మళ్లీ ఫైనల్‌లో గెలవలేదు. మరి ఈసారి ఎలాంటి పర్ఫామెన్స్ చూపిస్తారో చూడాలి.

## ఐపీఎల్ కెప్టెన్సీ

# వద్దంటున్నా..

### స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్

భారత వికెట్ కీపర్-బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ కెప్టెన్సీపై ఆటగాళ్లు ఎదుర్కొనే ఒత్తిడి గురించి ఇటీవల సంచలన విషయాలను వెల్లడించారు.

అంతర్జాతీయ క్రికెట్‌తో పోలిస్తే ఐపీఎల్‌లో కెప్టెన్సీ ఒత్తిడి



చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. 33 ఏళ్ల కేఎల్ రాహుల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్యం వహించిన సమయంలో వివాదాస్పదంగా మారారు. ముఖ్యంగా 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై భారీ ఓటమి తర్వాత ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకాతో మైదానంలోనే వాదనకు దిగిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. 2024 సీజన్ తర్వాత రాహుల్ లక్నో నుంచి వైదొలగడం గమనార్హం.'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' కోసం జతిన్ సప్రూతో మాట్లాడుతూ.. ఐపీఎల్ కెప్టెన్లు నిరంతరం విపరీతమైన ఒత్తిడిలో ఉంటారని కేఎల్ రాహుల్ వెల్లడించారు. క్రీడా నేపథ్యం లేని యజమానుల స్థాయిలోనూ నిర్ణయాలను వివరించాల్సి రావడం చాలా కష్టమని ఆయన అన్నారు.

"ఐపీఎల్‌లో కెప్టెన్‌గా నాకు కష్టంగా అనిపించింది ఏంటంటే... మీటింగ్స్, రివ్యూలు చాలా ఎక్కువ అవసరం అవుతాయి, అంతేకాకుండా యజమానుల స్థాయిలో కూడా నిర్ణయాలకు వివరణ ఇవ్వాల్సి రావడం." గురించి కేఎల్ రాహుల్ మాట్లాడారు. "ఐపీఎల్ ముగిసే సమయానికి 10 నెలల అంతర్జాతీయ క్రికెట్ ఆడిన తర్వాత కంటే కూడా నేను మానసికంగా, శారీరకంగా ఎక్కువగా అలసిపోయాను అని గ్రహించాను," అని రాహుల్ పేర్కొన్నారు.ఐపీఎల్‌లో తరచుగా ఎదురయ్యే ప్రశ్నల గురించి కేఎల్ రాహుల్ వివరిస్తూ క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు వివరించడం కష్టమని తెలిపారు."కోచ్‌లు, కెప్టెన్లను నిరంతరం చాలా ప్రశ్నలు అడుగుతారు. ఒక దశ దాటాక అది విచారణలా అనిపిస్తుంది- 'ఎందుకు ఈ మార్పు చేశారు? అతన్ని ఎందుకు ఆడిస్తున్నారు? మన బౌలర్లు ఎందుకు స్పిన్ చేయించలేకపోతున్నారు? ప్రత్యర్థి 200 పరుగులు చేస్తే మనం 120 కూడా ఎందుకు చేయలేకపోయాం?' లాంటి ప్రశ్నలు వస్తాయి." అని అన్నారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఇలాంటి ఒత్తిడి ఉండదని కేఎల్ రాహుల్ వివరించారు. ఎందుకంటే అక్కడ కోచ్‌లు, సెలెక్టర్లకు ఆట సూక్ష్మ నైపుణ్యాలు తెలుసన్నారు. "సంవత్సరం పొడవునా మమ్మల్ని ఈ ప్రశ్నలు అడగరు,

ఎందుకంటే కోచ్‌లకు ఏమి జరుగుతుందో తెలుసు. మీరు కేవలం కోచ్‌లకు,సెలెక్టర్లకు మాత్రమే జవాబు చెప్పాలి. వారంతా క్రికెట్ ఆడిన వారే, ఆటను అర్థం చేసుకుంటారు" అని రాహుల్ అన్నారు. కేఎల్ రాహుల్ చివరిగా ఒక ముఖ్యమైన విషయాన్ని చెప్పారు: "మీరు ఎన్ని పనులు చేసినా, ఎన్ని బాక్సులను టిక్ చేసినా, క్రీడల్లో ఏదీ విజయాన్ని హామీ ఇవ్వదు. క్రీడా నేపథ్యం లేని వ్యక్తులకు ఇది వివరించడం కష్టం." అని కేఎల్ రాహుల్ స్పష్టం చేశారు.కేఎల్ రాహుల్ లక్నో జట్టు మూడు సీజన్లు కెప్టెన్‌గా వ్యవహరించిన తర్వాత 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే అక్కడ అతను కెప్టెన్సీ తీసుకోలేదు. అద్భుతమైన సీజన్ తర్వాత 2026 ఐపీఎల్ వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని రిటైన్ చేసుకుంది.





## భారత్ ఛేదించలేకపోయిన

# స్వల్ప టార్గెట్స్

నగరంలోని ఈడెన్ గార్డెన్స్‌లో భారత్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. టీమిండియా విజయం సాధించడానికి కేవలం 124 పరుగులు మాత్రమే కావాలి. కానీ స్వల్ప లక్ష్యాన్ని భారత్ ఛేదించలేకపోవడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. సున్నా స్కోరు వద్ద యశస్వి జైస్వాల్, 1 పరుగుల వద్ద కెఎల్ రాహుల్ అవుట్ అయ్యారు.

కేవలం ఒక్క పరుగుకే ఓపెనర్లకు కోల్పోయిన భారత్ నాల్గవ వికెట్ 38 స్కోరు వద్ద పడింది. దాంతో ఆశలు కోల్పోయారు. చిన్న టార్గెట్ కూడా కొండంతలా అనిపించింది. భారత్ మీద అత్యల్ప స్కోరును డిఫెండ్ చేసుకున్న జట్టు వెస్టిండీస్. టెస్ట్ క్రికెట్‌లో అత్యల్ప పరుగులను కాపాడుకుంటూ గెలిచిన జట్టు ఆస్ట్రేలియా, వారు ఇంగ్లాండ్‌ను 77 పరుగులకు ఆలౌట్ చేశారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ గెలవడానికి కేవలం 85 పరుగులు చేయాల్సి ఉంది, అయితే ఈ మ్యాచ్ చాలా సంవత్సరాల క్రితం 1882లో జరిగింది. భారత్‌పై అత్యల్ప స్కోరును కాపాడుకుంటూ గెలిచిన జట్టు వెస్టిండీస్. 1997లో కరీబియన్ జట్టు భారత్‌ను 81 పరుగులకు ఆలౌట్ చేసింది. ఈ మ్యాచ్‌లో లక్ష్యం 120 పరుగులు కాగా, ఇండియా ఈ మ్యాచ్‌లో 38 పరుగుల తేడాతో ఓడిపోయింది. మార్చి 27-31, 1997న జరిగిన ఆ మ్యాచ్‌లో సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు మాత్రమే చేశాడు. వివిఎస్ లక్ష్మణ్ మాత్రమే రెండంకెల స్కోరును సాధించాడు. లక్ష్మణ్ 19 పరుగులు చేయగా, సౌరవ్ గంగూలీ (8), అజారుద్దీన్ (9), ద్రవిడ్ (2), నవజ్యోత్ సింగ్ సిద్ధూ (3) తక్కువ స్కోరుకే అవుట్ అయ్యారు.భారత్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మొదటి టెస్ట్‌లో సౌత్ ఆఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 159 పరుగులు చేయగా.. ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో 189 పరుగులు చేసింది. 30 పరుగులు ఆధిక్యం సాధించింది. సౌత్ ఆఫ్రికా రెండో ఇన్నింగ్స్ 153 పరుగులకు ఆలౌటైంది. దాంతో భారత్ గెలవడానికి కేవలం 124 పరుగులు కావాలి. టీమిండియా విజయం నల్లేరుపై నడకే అని అంతా అనుకున్నారు. కానీ ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలర్లకు బాగా సహకరించింది. ముఖ్యంగా స్పిన్నర్లు చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన రెండో ఇన్నింగ్స్ లోనూ 4 వికెట్లు తీసి భారత్ నడ్డి విరిచాడు. దాంతో స్వల్ప టార్గెట్ చేధించలేక భారత్ 93 పరుగులకే ఆలౌట్ అయింది.

## గువాహటి టెస్ట్‌కు టీమిండియా కసరత్తు

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళ్తుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. కోల్‌కతాలో స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. అయినా సరే, గువాహటిలో కూడా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌నే తయారు చేయాలని టీమిండియా మొగ్గు చూపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గువాహటిలో భారత్-సౌతాఫ్రికా మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా స్పిన్‌కు అనుకూలించే వికెట్‌ను తయారు చేస్తే, భారత బ్యాట్స్‌మెన్‌కు మళ్లీ కష్టాలు తప్పకపోవచ్చు. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3 తేడాతో ఓడిపోయింది. వెస్టిండీస్‌పై గెలిచినా, వారికి నాణ్యమైన స్పిన్నర్లు లేరు. కానీ ఇప్పుడు సౌతాఫ్రికా జట్టులోని స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌ను బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సమయంలో కూడా పిచ్ స్వభావాన్ని మార్చకుండా స్పిన్ పిచ్‌పైనే ఆధారపడాలని అనుకోవడం క్లీన్ స్వీప్ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని విమర్శలు వినిపిస్తున్నాయి.టీమిండియాకు మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉండకపోవడం. తొలి టెస్ట్ సమయంలో ఆయన మెడకు గాయం కావడంతో ఐసీయూలో కూడా చికిత్స తీసుకున్నారు. దీంతో గువాహటి టెస్ట్‌లో గిల్ ఆడటం కష్టమే అని తెలుస్తోంది. ఒకవేళ గిల్ ఆడకపోతే అతని స్థానంలో యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌లో ఒకరికి తుది జట్టులో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కెప్టెన్ లేకపోవడం, పైగా పిచ్ విషయంలో రిస్క్ తీసుకోవడం.. ఇవన్నీ కలిపి గువాహటి టెస్ట్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి.



## శివ వైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున.ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

### గోవాలో 20న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

## ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం



ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కరాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.

### వచ్చే ఏడాది పెళ్లి పీటలు

## ఎక్కబోతున్నా..

**తిరుమలలో నటుడు సాయిదుర్గతేజ్ వెల్లడి**

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.



'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్. 'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.

### సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన

## తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు



నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు.ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే టీమ్‌కి తెలియజేయండి.

నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్దార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.

### పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో

## విలాయత్ బుద్ధ

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ' మూవీలో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదలయ్యాయి. తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికి ఎర్రచందనం స్మగ్లింప్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి. ఈ రెండు చిత్రాలు స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంతో తెరకెక్కడంతో రెండూ ఒకేలా అనిపిస్తున్నాయి. కానీ, డబుల్ మోహన్ పాత్రకు పుష్పకు ఎలాంటి సంబంధం లేదని పృథ్వీరాజ్ తెలిపారు. జయన్ నంబియార్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. అనుమోహన్, ధ్రువన్, వినోద్‌థామస్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎవరు వచ్చారు? మాస్ ఎంట్రీలో వస్తున్నాడే మన హీరో డబుల్ మోహన్.. అతనొక దొంగ. ఇక్కడ చాలామంది అతన్ని శాండల్ మోహన్ చిన్న వీరప్పన్ అని పిలుస్తారు అంటూ సాగిన ట్రైలర్ హీరో మాస్ యాక్షన్ సన్నివేశాలతో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**